18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 25 నవంబర్ 2024 | పేజీలు 8

# వ్యతిరేక వార్తలు రాస్తే కేసు పెడతా..

## నేటి దినపత్రిక సూర్య ప్రతినిధికి వైద్యురాలు బెదిరింపు కాల్స్

**తడ, మేజర్‌న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య తెలుగు జాతీయ దినపత్రికలో తడ పశు వైద్యశాల గురించి పత్రికలో వాస్తవ కథనాలు రాస్తే వాటిని సరి దిద్దుకోవాల్సిన తడ ప్రభుత్వ పశువైద్యశాల లోని విధులు నిర్వహిస్తున్న వైద్యురాలు బెదిరింపులకు దిగింది.. ఆ తర్వాత ఏమీ ఎరుగనట్టు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. శుక్రవారం నేటి దినపత్రిక సూర్య పత్రికలో" సార్ రారు..వైద్యం చేయరు" అనే కథనం రాయడంతో దాన్ని సరిదిద్దుకోవల్సిన వైద్యురాలు ఆ కథనాన్ని వక్రీకరించి వ్యతిరేక కథనాలు ఎలా రాస్తావంటూ తిట్ల పురాణం అందుకోవడం.. అంతటితో ఆగకుండా మా ఆసుపత్రిగురించి వ్యతిరేక వార్తలు రాస్తే కేసులు పెడతాం, మీ ఉన్నత అధికారులకు తెలుపుతాం అంటూ తడ వైద్యశాల వైద్యురాలు బెదిరింపులకు దిగింది. నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి వివరణ తెలుపమని అడగగా తలతిక్క ప్రశ్నలతో విసుగు చెందేలా

మిగతా 2లో


సార్ రారు.. వైద్యం చేయరు..

పేదల గుండెల్లో నిలిచిన

# ప్రజా నాయకుడు ఎమ్మెల్యే సునీల్

- అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే సునీల్
- మాజీ జడ్పీటీసీ భారతమ్మ



**చిట్టమూరు, మేజర్‌న్యూస్ :** పేదల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకు ని గూడూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి అనుక్షణం పనిచేస్తున్న శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా ఎంపిక కావడం అభినందనీయమని చిట్టమూరు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ పేర్కొన్నారు. పదవిపై హర్షం వ్యక్తం చేశారు. పేదలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న ప్రజానేత సునీలన్నకు పదవి కట్టబెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ.. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం సునీల్ అన్న పనితీరు, చంద్రబాబు, లోకేష్ బాబులతో ఉన్న సత్సంబంధాలు, అభిమానం, ఆప్యాయతలకు నిదర్శనమన్నారు. సునీలన్న ఎమ్మెల్యే పదవికి వన్నె తెచ్చేలా నిత్యం ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నారన్న ఆమె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజాస్వామ్య పరిరక్షణలో అనితర సాధ్యుడు, కార్య దక్షకుడు, పేద ప్రజల పక్షపాతి, ప్రజా నాయకుడిగా పేరొందిన పాశిం సునీల్ కుమార్ భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలన్నారు. పేదల మది ఎరిగి, మనసు గెలిచిన మహారాజు సునీలన్నకు దువ్వూరు భారతమ్మ, చిట్టిరెడ్డి దంపతులు అభినందనలు తెలియజేశారు.



చిత్తూరు నగర పాలక సంస్థ

## రెవెన్యూ విభాగంలో అతను ఓ కింగ్ మేకర్..

## అవినీతి అక్రమాలకు

# ఆయనే కేరాఫ్..

- ఒకే చోట సంవత్సరాల తరబడి తిష్ట వేసుకొని కోట్లకు పడగెత్తిన కింగ్ మేకర్..
- ఏ ఉన్నత అధికారైన ఆయన కనుసన్నల్లోనే ఉండాలని బెదిరింపులు
- గత ప్రభుత్వ హయాంలో సిబ్బందికి చుక్కలు చూపించిన రెవెన్యూ విభాగ కింగ్..
- ప్రభుత్వం మారిన అతని తీరు మారని వైనం

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**
నగరపాలక సంస్థలో అవినీతి అక్రమాలు అధికమ య్యాయి.. చిత్తూరు జిల్లాకే తలమా నికంగా పేరుగాంచిన చిత్తూరు నగరపాలక సంస్థలో గత ప్రభుత్వ హయాంలో కాని విని ఎరుగని రీతిలో ప్రజాధనాన్ని ఏ విధంగా దోచుకు తినాలో అన్ని రకాల్లో ప్రజాధనాన్ని అప్పనంగా కొల్లగొట్టారు.. నిరంతరం ప్రజలకు సేవలందించి ఆ సేవలకు గాను పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చి ఇచ్చే ఈ శాఖలో కేవలం గత ప్రభుత్వంలోని కొంతమంది పాలకులే కాకుండా అధికారులు సైతం కొంతమంది ప్రజాధనాన్ని దర్జాగా దోచుకు తిన్నారు. అలాంటి చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో చిన్న స్థాయి ఉద్యోగిగా విధుల్లో చేరి ఇప్పుడు రెవెన్యూ విభాగంలో ఓ మధ్య స్థాయి అధికారి వరకు ఎదిగిన ఓ రెవెన్యూ ఆఫీసర్ తన విధుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడి నేడు కోట్ల రూపాయలకు పడ గెత్తి ఇదే శాఖ ఉన్నతాధికారులను సైతం శాసించే స్థాయికి ఎదిగిపోయాడు. రెవిన్యూ విభాగంలో పని చేస్తున్న ఈ కింగ్ మేకర్ నగరపాలక సంస్థకు రెవిన్యూ పరంగా అందే ఆదాయాన్ని ఏ రకంగా కొలగొట్టాలో ఆ విధంగా తన యుక్తులతో కొల్లగొట్టి బినామీ పేర్లతో కోట్లను దాచిపెట్టుకున్నాడు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల అడుగులకు మడుగు లెడుతూ ఎవరైతే నాకేంటి నేను అక్రమంగా సంపాదించిన కోట్ల రూపాయల్లో కొంత వారికి ఎరగా వేసి వారిని మచ్చిక చేసుకునే సామర్థ్యం ఉన్న ఈ ఆల్ఇన్ ఆల్ కింగ్ మేకర్ శాఖలోని ఉన్నత అధికారులు సైతం ఏమాత్రం లెక్కచేయకుండా వారికి కూడా తన అక్రమ సంపాదన దారిని చూపించి వారి ద్వారా కూడా అక్రమార్గంలో పనులు చేయించేవాడని కూడా గట్టి పేరు సంపాదించిన ఘనుడు. సుమారు

మిగతా 2లో

# అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి చేరికలు

- పార్టీలో చేరిన వారికి పార్టీ అండగా ఉంటుంది
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్ :**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు ఆకర్షితులై ఎందరో టీడీపీలో చేరుతున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, తిరుపతి జిల్లా అధ్యక్షులు నరసింహా యాదవ్ సమక్షంలో ఓజిలి మండలంలోని అత్తివరం, కారూరు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు పాల్చూరు పెద్ద చెంగయ్య యాదవ్, చిన్న చెంగయ్య యాదవ్, అత్తివరం, కారూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్‌లు వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని ఆమె తెలిపారుపార్టీలో చేని ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడంతో పాటు అండగా ఉంటామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, సంచి కృష్ణయ్య, టీడీపీ నాయకులు పార్ధసారధి, శ్రీనివాసులురెడ్డి, పాలచ్చూరు పెదచెంగయ్య, చిన్నచెంగయ్య, సర్పంచ్ శంకు సుజాత, సురేష్‌రెడ్డి, పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కోటేశ్వరరావ్, చంద్రమోహన్, శంకు మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రీఎంబర్స్‌మెంట్ చేసే వరకు

# విద్యార్థులపై ఒత్తిడి చేయద్దు

**అధిక రుసుములు వసూలు చేస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**
జిల్లాలోని జూనియర్, డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించి రీయింబర్స్మెంట్ చేసే వరకు విద్యార్థుల పై ఒత్తిడి చేయద్దని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత గల విద్యార్థుల రీయింబర్స్మెంట్ మెస్ చార్జీలకు సంబంధించి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసే వరకు విద్యార్థులపై సంబంధిత యాజమాన్యాలు రుసుముల చెల్లించలేదని కారణంతో హాల్ టికెట్లు జారీ చేయక పోయినా, ఒరిజినల్ ధృవ పత్రాలు ఇవ్వకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.విద్యార్థుల నుంచి అధిక రుసుములు వసూలు చేసే కళాశాలల పై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు.

# వ్యతిరేక వార్తలు రాస్తే కేసు పెడతా ..

*(మొదటి పేజీ తరువాయి)*

వ్యవహరించారు. ఉన్నది ఉన్నట్లు కథనాలు రాసే జర్నలిస్టుల పట్ల ఇలా దురుసుగా ప్రవర్తించడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని ప్రజాస్వామ్యవాదులు విమర్శిస్తున్నారు.ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ వాస్తవాలను రాసే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని పలువురు సంఘాలు కోరుతున్నారు. భవిష్యత్ లో జర్నలిస్టులకు ఇలాంటి బెదిరింపు కాల్స్ రాకుండా రక్షణ కల్పించాలని కోరారు.

# మృతి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకుడు భార్యకు నివాళులు



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండల వైఎస్ఆర్సీపీ నాయకుడు అల్లాబక్షు భార్య షాహనాజ్ జాన్ మృతికి జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు. షాహనాజ్ జాన్ శనివారం రాత్రి అనారోగ్యంతో రొంపిచెర్లలోని స్వగృహంలో కన్నుమూశారు. దీంతో ఆమె భౌతికకాయాన్ని రొంపిచెర్ల జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి ఆదివారం ఉదయం సందర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాపం తెలిపారు. అల్లాబక్షు కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్సీపీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా, వైఎస్ఆర్సీపీ నాయకులు మంజూర్, గురు, రాజాసాహెబ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# వృద్ధులకు సరుకులు పంపిణీ చేసిన డిస్పీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలోని హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాష ఆధ్వర్యంలో ఉచిత బజార్ పేరిట దివ్యాంగులకు పేదలకు ఉచితంగా వారు కోరిన వస్తువులను అందజేసే విధంగా ఉచిత బజార్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డిఎస్ పీ నరసింహమూర్తి పాల్గొని పేదలకు ఉచిత వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి నరసింహమూర్తి మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెల ప్రత్యేక దివ్యాంగులకు పేదలకు ఉచితంగా నిత్యవసర సరుకులు అందజేయడమే కాక, నేడు ఉచిత బజారు ఏర్పాటు చేసి ఉచిత బజార్లో ఏర్పాటు చేసిన వస్తువులను పేదలకు ఎవరెవరికి ఏ వస్తువులు కావాలో ఉచితంగా అందజేయడం హర్షించదగ్గ విషయమని హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాష సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు మునీర్ భాష అడుగుజాడల్లో నడుస్తూ పేదవారికి వారివంతం సహాయం చేయాలని వారు దాతలకు పిలుపునిచ్చారు.

# సెలవురోజుల్లో తరగతుల నిర్వహణ దారుణం



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** సెలవుల్లోనూ తరగతుల నిర్వహణపై గూడూరు శ్రీచైతన్య స్కూల్ఎదుట ఆదివారం ఎఐఎస్ఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. స్కూల్లో 140 మంది పదవ తరగతి విద్యార్థులు ఆదివారం కూడా పరీక్షలు రాస్తుండగా గమనించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించి విద్యార్థులను ఇళ్లకు పంపివేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశికుమార్ మాట్లాడుతూ విద్యార్థులను సెలవు రోజుల్లోనూ స్కూళ్లకు పిలిపించి వారిని మానసిక ఒత్తిడికి గురిచేయడం సరికాదన్నారు. ప్రయివేటు పాఠశాలలు, కార్పొరేట్ స్కూళ్లు విద్యార్థులను మార్కులు సాధించే యంత్రాలుగా పరిగణిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశి కుమార్, సభ్యులు సతీష్, దీపు, సుజిత్, శశి, మధు, సుమన్, చరణ్, సిరాజ్, లోకేష్, అఖిరానంద్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# టెంపోబోల్తా -ఇద్దరికి గాయాలు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** పట్టణంలోని బోయ కొండ రొడ్డులోగల ప్రభుత్వ జూనియర్ కళా శాల ముందుగల సర్కిల్ లో శ్రీకాళహస్తి నుండి మదనపల్లి కి డ్రిప్ పైపుల లోడ్ కోసం వెళ్తున్న టెంపో అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ఘటన లో కృష్ణ(49) తీవ్రమైన గాయాలు అయ్యాలు, సుబ్రమణ్యం (45) కు కుడికాలు విరగినది, బాలరాజు (35)మోహన్ (18) లకు కూడా గాయాలయ్యాయి. అందులో గల కూళీలు అం దరు కుప్పం ప్రాంతానికి చెందిన వారు. చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం 108లో మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అవినీతి అక్రమాలకు ఆయనే కేరాఫ్..

*(మొదటి పేజీ తరువాయి)*

18 సంవత్సరాలకు పైగా ఇదే నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ హెూదాల్లో పనిచేసిన ఇతగాడికి నగరపాలక సంస్థకు ఆదాయం ఏ రూపంలో ఎలా వస్తుందో తెలిసిన మహా ఘనుడు..

తన అక్రమాలకు కేంద్రంగా చిత్తూరు నగర పాలక సంస్థ కార్యాలయాన్ని మార్చుకున్నాడు. గత ప్రభుత్వంలో నగరపాలక సంస్థ సంబంధించి ప్రతి ఏడాది జరిగే టెండర్లలో ఈ కింగ్ మేకర్ సుమారు రెండు కోట్ల రూపాయలకు పైగా అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో చిత్తూరుకు చెందిన ఓ బడా ప్రజా ప్రతినిధిని తన చెప్పుడు చేతుల్లో పెట్టుకొని అతని అడుగుజాడల్లో, అండదండలతో నగరపాలక సంస్థకు చెందవలసిన కోట్ల రూపాయలను ఆ ప్రజాప్రతినిధి కి ప్రజాధనాన్ని దోచి పెట్టి తను కూడా లక్షల రూపాయల్లో సంపాదించు కున్నాడని తెలుస్తోంది.. పాపం ఆ ప్రజా ప్రతినిధి ఇతగాడు చెప్పిందే వేదం అని నమ్మి ఈ అవినీతి కింగ్ మేకర్ కు వత్తాసు పలకడంతో ఆ ప్రజా ప్రతినిధిని కూడా కొన్ని సందర్భాల్లో లెక్కచేయకుండా టెండర్ల సమయంలో తనకు సహకరిస్తున్న మరో అధికారికి అప్పనంగా సంస్థకు సంబంధించిన ఆదాయాన్ని పలు రూపాల్లో.. దారి మళ్లించి ఇచ్చినట్లు తెలిసింది. అలాగే గత ప్రభుత్వ కి సంబంధించిన ఓ కార్పొరేటర్ స్థాయి ప్రజాప్రతినిధి చిత్తూర్ నగరపాలక సంస్థ ఉన్నత అధికారిని తన చెప్పుడు చేతుల్లో ఉంచుకొని చిత్తూరు నగరపాలక సంస్థకు చెందిన కూరగాయల మార్కెట్, మాంసపు దొడ్డి ఇతర చిన్న చిన్న పురపాలక కాంప్లెక్స్ లను బినామీల పేర్లతో టెండర్లు వేయించి ఎలాంటి రుసుము నగరపాలక సంస్థకు కట్టకుండా లక్షల రూపాయలను దోచుకు తిన్నాడు. కార్పొరేటర్ స్థాయి ప్రజా ప్రతినిధి తోపాటు మరో ప్రతినిధిని కలుపుకున్న ఈ రెవెన్యూ విభాగంలోని ఈ కింగ్ మేకర్ ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో జరిగిన టెండర్లలో సైతం తమ చేతివాటాన్ని ప్రదర్శించి మార్కెట్, గేటు వసుళ్ళ రూపంలో నగరపాలక సంస్థకు రావలసిన సుమారు కోటి రూపాయలను కట్టకుండా దర్జాగా ఇప్పటికీ ఇదే కార్యాలయంలో అదే హెూదా ఉద్యోగిగా కొనసాగుతుండడం వెనక పలు అనుమానాలకు దారితీస్తోంది. అధికారం పోయిన కూడా ఆ ప్రజాప్రతినిధుల అండతో ప్రస్తుతం ఫిబ్రవరి, మార్చ్ మధ్య మాసంలో జరిగిన టెండర్లకు సంబంధించి లక్షల రూపాయలను చెల్లించాలని ఆ కింగ్ మేకర్ ద్వారా ఆ ప్రజాప్రతినిధులకు నోటీసులు ప్రస్తుత నగరపాలక శాఖ ఉన్నతాధికారులు అందించినట్లు తెలుస్తోంది. కాగా ఆ ప్రజాప్రతినిధులు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన నగదును ఇతగాడికి చేర్చినట్లు అయితే వారి పేర్లను చెప్పి ఆ లక్షల రూపాయల నగరపాలక సంస్థ కు చెల్లించకుండా ఈ కింగ్ మేకర్ రెవిన్యూ ఆఫీసర్ కొల్లగొట్టి నట్లు నగరపాలక సంస్థ కార్యాలయంలో పని చేస్తున్న కొంతమంది సిబ్బంది గుస గుసలాడు తున్నారు. చిత్తూర్ డివిజన్ పరిధిలోని 25 డివిజన్లను మొదటి నుండి చూసే ఈ కింగ్ మేకర్ నగరపాలక సంస్థకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ లలో పాల్పడిన కోట్ల రూపాయల అవినీతికి సంబంధించి పూర్తి సమాచారాన్ని సైతం అందిస్తున్నాం.

# ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చింతల

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి కుటుంబ సభ్యులను పీలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పరామర్శించారు. ఆదివారం చిచ్చిలివారి పల్లి గ్రామపంచాయతీ లోని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం స్వగృహం కు వెళ్లారు. ఇటీవల మృతి చెందిన ఎంపీపీ తల్లి చిచ్చిలి చెంగమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిచ్చిలి చెంగమ్మ మృతి వైఎస్ఆర్సీపీ కి తీరని లోటని అన్నారు. చిచ్చిలి పురుషోత్తం రెడ్డి తల్లి దండ్రులు ఎలాంటి మచ్చ లేకుండా జీవించారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిచ్చిలి పురుషోత్తం రెడ్డి కుటుంబానికి వైఎస్ఆర్సీపీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా, పీలేరు విద్యార్థి విభాగం నాయకులు చక్రధర్, ఏపీ టూరిజం కౌన్సిలర్ షాకీర్,



నాయకులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, ఆనంద్, ఉదయ్, కుమార్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, తిమ్మయ్య, మస్తాన్, మునీర్, ఆబిద్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిసిటిఏ జిల్లా నూతన కమిటీ ఎంపిక




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జిసిటిఏ) జిల్లా నూతన కమిటీని ఎంపిక చేశారు. యూత్ హాస్టల్ లో ఆదివారం ప్రాథమిక సభ్యుల సమీక్షంలో డాక్టర్ ఇ. వాసు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించి నూతన కమిటీని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షులుగా బి.పెదనారాయణ, సెక్రెటరీగా డాక్టర్ సి.వెంకట కృష్ణయ్య, మహిళా సెక్రటరీగా సంధ్య అదూరి, ట్రెజరర్ గా కే సాయి వెంకటేష్, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిటిఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముని రాఘవరెడ్డి సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీకి అభినందనలు తెలియజేశారు.

# అమ్మణ్ణిని దర్శించుకున్న నెల్లూరు ఆర్టీసీ చైర్మన్

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని ఆదివారం ఏపి 'ఆర్టిసి ' నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు,ఆయన పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా చెంగాలమ్మను ధరించుకోవడానికి రావడం జరిగింది. ఆయనకు ఆలయం వద్ద నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ తాడిపత్తి ఆదినారాయణ రెడ్డి స్వాగతం పలికారు , అలాగే ఆలయం సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మి ఆలయ మర్యాదలు అందించారు, సురేష్ రెడ్డి అమ్మణ్ణిని దర్శించుకున్న అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఆర్ టి.సి. కార్మికుల సంక్షేమమే లక్షంగా ప్రభుత్వం పనిచేస్తుందని గత ప్రభుత్వం ఆర్టీసి ని 'పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేసి యమ అనిపించారు కానీ సమస్యలను మాత్రం పరిష్కరించలేదని ఆయన విమర్శించారు, అనంతరం బీజేపీ నేతలు సన్నపురెడ్డి సురేష్ రెడ్డిని ' కలుసుకొని సన్మానాలు చేశారు,ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు ఇమ్మానేని చెన్నకేశవ రావు, తన్నీరు శేషగిరి రావు,



శ్రీనివాసులు రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ నూతలపాటి శ్రీనివాసులు, కార్యదర్శి సూరిబాబు, అలాగే తడ మండల అధ్యక్షుడు రాచర్ల కృష్ణమూర్తి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సాగర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలమ్మ , బూరగ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా గ్రామోత్సవ క్రీడలు ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామోత్సవ క్రీడలు శనివారం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై చిన్న చిన్న కుటుంబాలుగా మారుతున్నాయన్నారు. ఈ కుటుంబాలు తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాయనీ, దీనిని చేదించాలనే గ్రామోత్సవ క్రీడలు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, తద్వారా మానసిక ఉల్లాసం ఏర్పడి ఒత్తిడి నుంచి బయటకు రావచ్చన్నారు. గ్రామోత్సవం పేరుతో ఇషా ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. ఇషా ఫౌండేషన్ తిరుపతి ప్రాంత కన్వీనర్ సైకియాట్రిస్ట్ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో గ్రామాలలో నూతన ఉత్సాహం తీసుకురావడమే అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య అధ్యాపకుడు ఆచార్య శివ శంకర్ రెడ్డి, ఏపీ టూరిజం రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, ఎస్వీయు సిఐ రామయ్య, తిరుపతి సమీప గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

## రావిగుంటపాలెంలో పూరిల్లు దగ్ధం

**- బాధితులకు ఆర్థిక సహాయం**

**వాకాడు, మేజర్‌న్యూస్:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధమైంది. తిరుపతి జిల్లా



వాకాడు మండలం రావిగుంట పాలెం గ్రామంలో నివసిస్తున్న బల్లి ప్రసాద్, కృష్ణమ్మ ల శనివారం రాత్రి నిద్ర వస్తున్న సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి పూరి గుడిసె దగ్ధమైంది, కట్టు బట్టలతో ఆ దంపతులు బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు బుజిగేంద్ర రావు , నాయకులు చిరంజీవి, మస్తానయ్యలు వారిని పరామర్శించి గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కు జరిగిన సంఘటన గూర్చి వివరించారు, వెంటనే ఎమ్మెల్యే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చెయ్యాలని సూచించడంతో, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి సీనియర్ టిడిపి నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఆదివారం అందించారు. టిడిపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివనాథపాళెంలో కార్డెన్ సెర్చ్



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు. శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం తొట్టంబేడు మండలం శివనాథపాళెంలో బుచ్చినాయుడు కండ్రిగ సీఐ తిమ్మయ్య. శ్రీకాళహస్తి గ్రామీణ సీఐ రవి నాయక్ నేతృత్వంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రాలు సరిగా లేని 14 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా పోలీసు అధికారులు తెలియచేశారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో తొట్టంబేడు, శ్రీకాళహస్తి గ్రామీణ పోలీసులు పాల్గొన్నారు.

## సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో క్రీడా పోటీలు ప్రారంభం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో క్రీడా పోటీలు సోమవారం ఉదయం ప్రారంభం కానున్నట్లు ఎంవిఆర్ రెడ్డి, ప్రమోద్, కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి శ్రీ చైతన్యజూనియర్ కళాశాలలో ఉన్న టువంటి విద్యార్థులు అందరికీ విద్యార్థులకు మరొక తరగతి విద్యార్థులకు వివిధ క్రీడా విభాగాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జరగబోయే కళాశాల వార్షికోత్సవం నాడు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. సాయి శ్రీ చైతన్య కళాశాలలో బాలికల కబడ్డీ పోటీలు బాలల క్రికెట్ పోటీలు ప్రారంభమవుతాయి. బుధవారం బాలికలకు త్రోబాల్ పోటీలు బాలలకు కబడ్డీ పోటీలు జరుగుతాయి. శుక్రవారం బాలికలకు కోకో బాలలకు వాలీబాల్ పోటీలు జరుగుతాయి. శనివారం అన్ని విభాగాల ఫైనల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఎన్జీవో హెూంలో ఉచిత వైద్య శిబిరం




**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్జీఓ కార్యాలయము నందు ఏపీ ఎన్జీవో సంఘం, పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక డా.అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పలువురు పట్టణ ప్రజలు ఉచితంగా కంటి పరీక్షలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు, పిపిఎస్ కార్యదర్శి నరసింహులు,డా అగర్వాల్ ఐ క్లినిక్ వైద్య బృందం పల్లవి, మణికంత,బాలాజి, స్టార్ మేనేజర్ ఆంజనేయులు పి.పి ఎస్ కార్యవర్గ సభ్యులు జగన్నాథం, దొరస్వామి, నారాయణ, సాంబయ్య, సన్నీ రాజు, శ్రీపురం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద చిహ్నాం ఎరుపు రంగు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎరుపు రంగు ప్రమాద రంగులలో ఒకటని, అలాంటి ఎరుపు రంగు ప్రమాదానికి చిహ్నంగా నిలుస్తుందని, ఇది పురాతన కాలం నుంచి పూర్వీకులు గుర్తించి విషయమని ఆర్ కే అబాకస్ ఆర్.రామకృష్ణారెడ్డి తెలిపారు. వేటగాళ్ళు, కళ కారులు ఎరుపు రంగునే ఉపయోగించి, గృహాలపై, పెద్ద బండ రాళ్లలపై బోమ్మలు గీస్తు వారి ప్రతిభను ప్రదర్శిస్తారన్నారు. శనివారం ఆర్కె అబాకాస్ పాఠశాలలో పెపర్ పైన చిన్న పిల్లల వేలిముద్రాలను ముద్రిస్తూ ఒక్కోక రంగుకున్న ప్రాముఖ్యతను తెలియజేశారని పాఠశాల చైర్మన్ డా.తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆసియా ఖండంలోని మన పూర్వికులు సాంస్కృతికంగా ఎరుపు రంగును అదృష్టానికి, ఆనందానికి ప్రతీకగాను, ప్రాచ్యాత్య నాగరికులు ప్రేమకు చిహ్నాంగాను, ప్రమాదానికి సంకేతంగాను సూచించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. కె విమల తెలిపారు. అననుకూల పరిస్థితులలో ప్రయాణించే వాహనాల ఎరుపు రంగు లైట్లును వేసుకోని ప్రయానిస్తాయిఅని, అదే విధంగా గగన తలంలో ప్రయాణించే విమానాలు హెలికాప్టర్లు ఎరుపు రంగునే వాడడం నేటి వరకు కొనసాగిస్తున్నారన్నారు. దీనికి కారణం ఎరుపు రంగుకు వేవ్ లెంత్, విజిబులిటీ చాలా ఎక్కువని పిల్లలకు తెలియజేస్తూ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసులు చక్కగా వివరించారు. ఎరుపు అన్న !!పోలీస్ అన్నా!! ప్రమాదమనే గ్రహిస్తారే కాని, మన నేస్తాలు అన్న విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఎరుపు ఎప్పుడు ఉపయోగకరమైన రంగని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో నాలుగు మండలాల నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం

**- పిఓసీ ఇంచార్జ్ డా. నరేష్**

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని జనసేన పార్టీ పి ఓ సీ ఇంచార్జ్ డా,,నరేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వణ్యకుల క్షత్రియ బోర్డు డైరెక్టర్ గా కుప్పం నియోజకవర్గ నుంచి జనసేన పార్టీ తరఫున



నమినేట్ అయిన సందర్భంగా వామనమూర్తికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వామనుమూర్తి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కి, కుప్పం నియోజకవర్గ పి ఓ సీ ఇంచార్జ్ డాక్టర్ నరేష్‌కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, వారి నాయకత్వం నచ్చి జనసేన పార్టీలోకి జనసైనికులు, వీర మహిళలు జాయిన్ అయ్యారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నాలుగు మండలాల అధ్యక్షులు మరియు మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కుప్పం పిఓసి ఇంచార్జ్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ నియోజకవర్గ జనసేన నాయకులకు వీర మహిళలకు అన్ని విధాల అండగా ఉంటానని అలాగే రానున్న రోజుల్లో నాలుగు మండలాల నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం పవన్ కళ్యాణ్ కల్పిస్తారని తెలియజేశారు.

## కళలు సమాజానికి శ్రేయస్కరం

**- అన్నమయ్య సంగీత, నృత్యోత్సవ ముగింపులో వక్తలు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సంస్కృతి, సాంప్రదాయ కళలు ఎక్కడ వికాసంతో విరాజిల్లుతాయో ఆ సమాజ శ్రేయస్కరణకు దోహదపడుతుందని, వాటిని మరింత ప్రోత్సహిస్తూ వాటిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జై జవాన్, జై కిసాన్, జై కళాకార్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కేవీ రమణరావు ఆధ్వర్యంలో గత ఇందు రోజులుగా మహతి కళాక్షేత్రంలో చేపడుతున్న అన్నమయ్య సంగీత, నృత్యోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి అన్నమయ్య వంశీయులు హరినారాయణ ఆచార్య, టీడీలో మాజీ బోర్డు సభ్యుడు పోకల అశోక్ కుమార్, నగర పాలక సంస్థ డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ, వివయిత ధర్మయ్య, రాష్ట్ర రంగస్థల కళాకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు మునిరత్నం ప్రధాన వక్తలుగా హాజరై ప్రసంగించారు. తిరుమల శ్రీవారి ఆపరభక్తుడైన అన్నమయ్య సంకీర్తనలపై సంగీతం, నృత్యోత్సవాలు చేపట్టి తద్వారా అన్నమయ్య కీర్తిని ఇమిడింపజేయడం అభినందనీయమన్నారు. అన్నమయ్య కీర్తనలు ఆధ్యాత్మిక భావాలకు మార్గదర్శకాలేకాక సమసమాజ స్థాపనకు దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సంగీత, నృత్య కళావికాసానికి నిరంతరం కృషి చేస్తున్న గురువులను ఘనంగా సత్కరించి అభినందించారు. అలాగే అన్నమయ్య వంశీయుడైన తాళ్లపాక హరినారాయణాచార్యులను ఘనంగా సత్కరించారు. రెండు రోజుల కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు సుమారు 400కుపైగా పాల్గొని అన్నమయ్య సంకీర్తనలను సుమధురంగా గానం చేసి ఆకట్టుకున్నారు కొందరు కళాకారులు అన్నమయమ్య సంకీర్తనలకు నయనానందకరంగా నృత్యాభినం చేసి అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో జై జవాన్, జై కిసాన్, జై కళాకార్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కేవీ రమణరావు, కళాకారులు. గురువులు పాల్గొన్నారు.





## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : సిఐ మద్దయ్య

**పాకాల, మేజర్‌న్యూస్:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పాకాల సీఐ మద్దయ్య చారి అన్నారు. ఈ సందర్భంగా పాకాల పరిధిలో వాహనాల రాకపోకల కొరకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఇరువైపులా ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు. అలాగే రోడ్డుకి అడ్డంగా ఎక్కడ ఇక్కడ పడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయకూడదని, వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరామనాయుడు, హెడ్ కానిస్టేబుల్ చలపతి, అర్జున్, భాష, గౌరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# అలంకార ప్రాయంగా చెత్త సంపద కేంద్రం...!

**- గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానం - మరుగునపడిన చెత్త రిక్షాలు - పట్టించుకోని అధికారులు**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుదలకు ప్రభుత్వాలు లక్షలు వెచ్చించి నిర్మించిన చెత్త సంపద తయారీ కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి. గ్రీన్‌అంబాసిడర్లకు కొన్ని నెలలుగా జీతాలు చెల్లించకపోవటంతో వారు విధులకు దూరంగా ఉన్నారు. చెత్త సేకరించేందుకు పంచాయతీలకు కేటాయించిన రిక్షాలు తుప్పుపడుతున్నాయి.పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ కాలంలో చెత్తసంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేశారు.తర్వాత వైకాపా ప్రభుత్వం కొన్నిరోజులు బాగానే నడిపించింది . తర్వాత నిధులు లేవని మూలాన పడేసింది.రోజు వారి విడుదలయ్యే చెత్తను సేకరించి ఆ కేంద్రాలకు తరలించాలన్నది లక్ష్యం. మండలంలోని 19 పంచాయతీలలో ఆ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాలకులు పట్టించుకోకపోవడంతో కొంతకాలంగా గ్రామాల్లో రోడ్ల వెంట, చెత్త సంపద తయారీ కేంద్రాల వద్ద చెత్త కుప్పలుకుప్పలుగా పేరుకుపోయింది.దుర్గసముద్రం లోని చెత్తసంపద తయారీ కేంద్రం నామరూపాలు కూడా కన్పించటం లేదంటే అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. మిగిలిన కొన్ని గ్రామాల్లో ఆ కేంద్రాలకు చెత్త సేకరణ నామమాత్రంగా జరుగుతోంది. ఘనవ్యర్థాల నిర్వహణ ద్వారా పంచాయతీలకు ఆదాయాన్ని వృద్ధి చేసేందుకు, ఓడీఎస్ గ్రామాలుగా తీర్చిదిద్ది ప్రభుత్వ ప్రోత్సాహం పొందేందుకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు. హరితరాయబారులకు వేతనాలు చెల్లించకపోవటంతో విధులకు రావటం మానేశారు. దీంతో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసి ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన చెత్తసంపద తయారీ కేంద్రాల్లో ఒక్క కేంద్రం నుంచి ఎరువు తయారు చేసిన దాఖలాలు లేవు. అలాగే గృహాల నుంచి రోజువారీ విడుదలయ్యే చెత్తను ఆ కేంద్రాలకు తరలించేందుకు ప్రభుత్వం పంచాయతీలకు రిక్షాలను అందజేసింది. చెత్తను వేసేందుకు ప్రతి ఇంటికి రెండుచొప్పున డబ్బాలు పంపిణీ చేసింది. గతంలో చెత్తను సేకరించిన హరిత రాయబారులు చెత్త ఎక్కడ వేయాలో తెలియక రోడ్ల వెంబడే పడవేసి వెళుతున్నారు. అన్ని గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి తీసుకురాకపోవటంతో ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను, వ్యర్థపదార్థాలను పడవేస్తుండటంతో గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొంది. ప్రభుత్వ నిధులతో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు వృథాగా పడిఉండటంతో అధికారుల తీరును ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. అధికారులు మాత్రం వీటిని వినియోగంలోకి తీసుకురావాలంటే ఖర్చుతో కూడుకున్న పని అని చేతులెత్తేస్తున్నారు. చెత్త తీసుకెళ్లే రిక్షాలు వాడకపోవటంతో తుప్పుబట్టి పోతున్నా పట్టించుకోవటం లేదు. ప్రభుత్వం స్పందించి అలంకారప్రాయంగా ఉన్న చెత్తసంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకరావాలని, తుప్పుపడుతున్న చెత్తతోలు రిక్షాలు వినియోగంలోకి తీసుకొచ్చి గ్రామాల్లో అపరిశుభ్రతలేకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు శివాజీ



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీనటుడు శివాజీ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయం లో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ రంగ నాయకుల మండపంలో అర్చకులు శివాజీకి వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాధలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల శివాజీ మీడియాతో మాట్లాడుతూ తిరుమల చాలా ఆహ్లాద కరమైన వాతావరణంలో ఉందని అన్నారు. శ్రీవారి ప్రసాదాలు, భక్తులకు కల్పించే ఏర్పాట్లు చాలా బాగున్నాయని చెప్పారు. ఓ పద్ధతి ప్రకారం నియమాలు అమలు చేస్తూ అందరు సమానులే అంటూ నూతన పాలక మండలి తీసుకుంటున్న చర్యలు ఆనందదాయక మన్నారు.

### 29న మొదటి ఘాట్‌లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక అభిషేకం

ఈనెల 29వ తేది తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని నడకమార్గం చెంత వెలసివున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక అభిషేకం జరగనుంది. కార్తీక మాసంలో స్వాతి తిరునక్షత్రం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ.ఇందులో భాగంగా అర్చకులు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో మూలమూర్తికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకం నిర్వహిస్తారు.

## 26న శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 28 నుండి డిసెంబర్ 6వ తేది వరకు జరగనున్న కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నవంబరు 26న మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఈ సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారిని ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహిస్తారు. ఆ తరువాత కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా ఆర్జితసేవలైన కల్యాణోత్సవం, ఊంజలసేవను టిటిడి రద్దు చేసింది. అదే విధంగా నవంబర్ 26 నుంచి డిసెంబర్ 8 వరకు అన్ని ఆర్జిత సేవలు, కుంకుమార్చన, వేదాశీర్వచనం, విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి రద్దు చేసింది.

### కాణిపాకం శ్రీ వరసిద్ధిని సేవలో ప్రముఖులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వినాయక స్వామి వారిని శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజక వర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐఏఎస్ అధికారి పోలా భాస్కర్ ,డిప్యూటీ కలెక్టర్ లవన్న వంటి ప్రముఖులు ఆదివారం ఉదయం దర్చించు కున్నారు. ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ సూపర్ డెంట్ వాసు,టెంపుల్ ఇన్ స్పెక్టర్ చిట్టిబాబు, బాలజీనాయుడు, వేదపండితులు స్వాగతం పలికారు.అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన అనంతరం ఆలయ సూపర్ డెంట్ వాసు చేతులు మీదుగా స్వామివారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేశారు.



# వరాలు ఇచ్చే కల్పవల్లి వారాహి తల్లి

**- శ్రీ మహా వారాహి రుద్ర స్వామి**

**కుప్పం, మేజర్ న్యూస్:** సాయి మాతా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ ఆదివారాహి శక్తి టెంపుల్ ట్రస్ట్ తిరుచానూరు వారిచే శ్రీ శ్రీ మహా రుద్ర వరాహి స్వామి వారిచే మహా వారాహి యజ్ఞంను కుప్పం పట్టణలోని శివశక్తి కళ్యాణమండపంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ మహా వారాహి రుద్ర స్వామి వారు మాట్లాడుతూ వారాహి అమ్మ వరాలిచ్చే కల్పవల్లిగా కష్టాలలో ఉన్న వారికి అమ్మవారూ రక్షగా ఉంటుందని ఉద్బోధించారు. అమ్మవారిని సేవిస్తే సకలజనులకు సర్వ శక్తి ప్రధాయనిగా వారి కుటుంబాలకు రక్షగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రజలు భక్తులు దయా గుణాన్ని అలవర్చుకుని సాధ్యమైనంతవరకు పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. ప్రజలు, భక్తులు సాధ్యమైనంత వరకు దయ, ప్రేమ, గుణాలను అలవర్చుకుని తమ జీవితాన్ని సార్థకం చేసుకోవాలని కోరారు.మహా వారాహి యజ్ఞంలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో ప్రజలు, భక్తులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారని సాయి మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు తెలిపారు.




# కంపు కొడుతున్న కొర్లగుంట...

**-చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రతిరోజు వేల నుంచి లక్షల సంఖ్యలో ఈ మార్గాన ఎంతోమంది ఉన్నతాధికారులు రాజకీయ రాజకీయ నాయకులు ప్రముఖులు ,పాదచారులు ఈ మార్గాన ప్రయాణం సాగిస్తుంటారు అలాంటి రద్దీ ఉన్న తిరుపతి పట్టణం లోని తిరుమల బైపాస్ రోడ్డు ఎస్ కె పాస్ట్ ఫుడ్ దగ్గర డ్రైనేజీ కాలువ నుంచి దుర్గంధ బరితమైన వాసనతో నీరు రోడ్డు లో ఏళ్లవలా నీరు పోతున్న మునిసిపాలిటీ వారికి చీమైనా కుట్టనట్టుగా వ్యవహరిస్తూ పోతున్నారు తప్ప కాస్త మనస్సు పెట్టి తగు చర్యలు తీసుకోవట్లేదు , ఒక ప్రక్క సీజన్ జ్వరాలతో ప్రజలు ఆసుపత్రి పాలవుతున్న మున్సిపాలిటీ వారికి కాస్త దయాగుణం కూడా కలగట్లేదంతే ఏమనుకోవాలి , ఒక పక్క దోమల బెడద మరో పక్కదుర్గంద వాసన దీంతో అక్కడి ప్రజలు ఎవ్వరికీ చెప్పుకోవాలో స్థానికులకే అర్దం కావడం లేదు, పాదాచారులైతే మరీ మురికి నీరు లోనే ప్రయాణం సాగించాలి పేరుకే స్వచ్ఛా తిరుపతి గాని శుభ్రతలో లేదనిపిస్తుంది ,ఇకనైనా మునిసిపల్ కార్పొరేషన్ వారు స్పందించి తగు చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చేసి చూడాలి మరీ.



# ఘనంగా బ్రాహ్మణ కార్తీక వన మహోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని తిరుపతి బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాజు మండపంలో కార్తీక వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలిత శివకేశవలకు పూజ అభిషేకం చేపట్టారు. అలాగే తులసి దామోదర పూజ, తులసి, ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక మహోత్సవం విశేషాలపై డాక్టర్ తనూజ విష్ణువర్ధన్ ఆధ్యాత్మిక ప్రవచనం అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా సంస్కృత వర్శిటీ కులపతి రాణి సదాశివమూర్తి హాజరై ప్రసంగించారు.



కార్తీక మాసం హిందువులకు పవిత్రమైందని, కార్తీక వన సమారాధన వంటి కార్యక్రమాలు సమాజాన్ని ఒకటి చేయడంతో పాటు ఈ సంప్రదాయాలు సమాజ అభివృద్ధితో దోహదపడుతాయన్నారు. సాంప్రదాయాన్ని పాటిస్తూ బ్రాహ్మణ సమాజం బ్రాహ్మణ కుటుంబాలతో కార్తిక వన మహోత్సవం చేపడుతూ సాంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజం డిసెంబర్ 13.14, 15 తేదీల్లో జరుగనున్న వేద విద్వత్ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అలాగే ఫిబ్రవరి 16న చేపట్టనున్న వివాహ పరిచయ వేదిక వివరాలను బ్రాహ్మణ సమాజ పెద్దలు తెలియజేశారు. అనంతరం బ్రాహ్మణ కుటుంబీకులందరూ సామూహిక భోజనం చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బ్రాహ్మణ సమాజం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేఆర్.వెంకటాచలం, కొత్తపల్లి అజయ్ కుమార్, సింగరాజు ప్రభాకర్. డాక్టర్ చక్రవర్తి రాఘవన్, డాక్టర్ దక్షిణామూర్తి, డాక్టర్ నరసింహాచార్య, వేదం హరిప్రసాద్, భీమాస్ ఆశోక్, రవికుమార్, నాగరాజు, రామశర్మ, గౌరీ శంకర్, మహేష్ పట్టాభిరామారావు, శ్రీనివాస్, వంసంతకుమార్, సంధ్యారాణి, విజయలక్ష్మి, బ్రాహ్మణ కుటుంబీకులు పాల్గొన్నారు.



# అన్నమయ్య కీర్తి విశ్వశోభితమాయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విశ్వ విఖ్యాత పదకవితా పితామహుడుగా అన్నమయ్య కీర్తి విశ్వశోభితమయమని ఆచార్య వి.కృష్ణవేణి, సహాయక ఆచార్య వై.విజయలక్ష్మి తెలిపారు. భారతీయ తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో యూత్ హాస్టల్లో ఆదివారం పద కవితా పితామహుడు అన్నమయ్యపై జాతీయ కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. ఏకతత్వాన్ని భక్తి తత్వంగా కొలిచిన వాగ్గేయకారుడుగా అన్నమయ్య ప్రసిద్ధి చెందారన్నారు. సమాఖ్య జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సి. నారాయణస్వామి, జిల్లా అధ్యక్షుడు పాలకూరు కన్నయ్య మాట్లాడుతూ శ్రీవారి లీలను కీర్తించి ముక్తికి భక్తి ముఖ్యమని అన్నమయ్య ప్రపంచానికి వాటి చెప్పారన్నారు. డాక్టర్ సుభాషిణి, డాక్టర్ కేసి. లావణ్య మాట్లాడుతూ అన్నమయ్య తన జీవితకాలంలో రోజుకొక కీర్తన వంతున 32 వేల కీర్తనలు రచించాడడం ప్రతీతి అన్నారు. అవధాని ఆముదాల మురళి, రచయిత గొడుగు చింత గోవిందయ్య మాట్లాడుతూ. అన్నమయ్య కీర్తనలు కలియుగాంతం వరకు లోక్లోకులుగా ఉంటాయన్నారు. అనంతరం కవి సమ్మేళనంలో పాల్గొన్న 35 మంది కవులు, కవయిత్రులు తమదైన శైలిలలో అన్నమయ్య విశిష్టతను, కీర్తిని తమ కవితలను పఠించి శ్రోతులను ఆకట్టుకున్నారు. ఇందులో పాల్గొన్న కవులు, కవయిత్రులకు భారతీయ తెలుగు రచయితల సమాఖ్య వ్యవస్థాపకుడు డాక్టర్ మత్రిపూడి దేవేంద్రరావు అన్నమయ్య జాతీయ పురస్కారాలను ప్రధానం చేసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ ఎ.కోమల, డాక్టర్ బత్తుల శ్రీరాములు, డాక్టర్ నందిపాటి చక్రపాణి, ఎం.పురుషోత్తమాచారి, సోము ఉమాపతి, కిట్టన్న, యువశ్రీ మురళి, పద్మ ప్రపూర్ణ, వడ్డి జగదీష్, పవిత్ర, గోవిందన్, పేరూరు బాలసుబ్రమణ్యం, రెడ్డెప్ప, సినీద్మకులు బీఏ. సోమసుందరం పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటాం

## - ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

## - తెదేపాలో చేరిన వైకాపా సర్పంచ్ దంపతులు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడంతో పాటు అండగా ఉంటామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు.ఓజిలి మండలంలోని ముమ్మాయిపాలెం సర్పంచ్ దంపతులు శంకు సుజాత, శంకు మహేంద్ర వైకాపాను వీడి తెదేపాలో చేరారు. నాయుడుపేట పట్టణంలో టిడిపి కార్యాలయంలో ఆదివారంసులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ సమక్షంలో పార్టీ తీర్థం తీసుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వంపై , మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పై, నాపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ భరోసా ఇచ్చారు. టిడిపి సభ్యత నమోదు ప్రతి కార్యకర్త చేసుకోవాలని సూచించారు. సభ్యత నమోద చేసుకోవడం



ద్వారా కుటుంబానికి భరోసా తెలుగుదేశం పార్టీ కల్పించడం జరుగుతుందని ఆపదలో ఆదుకోవడం జరుగుతుంద ఆమె తెలియజేశారు. నాయకులందరూ కలిసి మెలిసి మండల అభివృద్ధి కృషి చేయాలని కోరారు.సర్పంచ్ శంకు సుజాత, శంకు మహేంద్ర దంపతులతో పాటు ముమ్మాయిపాలెం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ధనయ్య, మామిడి అక్కయ్య, మామిడి మల్లికార్జున్, వై కుమార్ స్వామి, మాణికల సుబ్బయ్య, కె.కోటి, మాణికల రత్నమ్మ, వి వెంకటేశ్వర్లు, తదితరులు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. వారిని కూడా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా బీసీ సెల్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య,యువ నాయకులు కాటూరి కోటేశ్వరరావు,సూరి రెడ్డి, చంద్రమోహన్,కార్తీక్ రాజు, నాయుడుపేట,పెళ్లకూరు,దొరవారి సత్రం మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయశ్రీకి అభినందనలు తెలిపిన కొక్కు బృందం

**సూళ్లూరుపేట రూరల్ మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరు పేట మండల పరిధిలోని తీర ప్రాంత ప్రజలు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా నెలవల విజయశ్రీ కి తెలుగు దేశం పార్టీ రూరల్ అధ్యక్షులు కొక్కు శంకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే నెలవల కుటుంబానికే సాధ్యం అనడానికి నిదర్శనం తండ్రి ఆశయాలను తూ .చ తప్పకుండ ఆయన కుమార్తె ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నియోజిక అభివృద్ధి బాటలో నడిపించాలన్న తపన ఉందని అన్నారు. కొన్ని దశాబ్దాలుగా తీర ప్రాంత గ్రామాలైన కొరిడి, కడపత్ర, పేర్నాడు పంచాయితీలకు రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మా తీర ప్రాంతాల ప్రజలు పడుతున్న సమస్యలను ఎన్నికల సమయాల్లో డా విజయశ్రీ దృష్టికి తీసుకు పోవడం జరిగిందన్నారు. ఎన్నికల్లో హామిలో బాగంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో తీర ప్రాంతం ప్రజల కోసం రోడ్డు సౌకర్యం కల్పించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లిన ఏకైక ఎమ్మెల్యేకి మా మూడు పంచాయితీ సర్పంచలు తిరుపాలు, వెంకటేష్, మల్లయ్య, ప్రభాకర్ అభిమానులు. కార్యకర్తలు అభిమానులు. ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.



# భక్తులతో కిటకిటలాడిన బోయకొండ

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ నుదర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరి అమ్మవారిని దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులతో క్యూలైన్లను మహిళలు నిండినది. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరిం చారు. భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో ఏకాంబరం త్రాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పెదబోగము చిన్న బోగము సమర్పించే ప్రదేశాన్ని కార్యనిర్వాహణ అధికారి ఏకాంబరం సందర్శించారు. పోలీసు సిబ్బందితో అమ్మవారిని దర్శించుకొని,కొండపైన ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప,సుధాకర్, దాము,చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం,వీరకుమార్,మణి, కృష్ణారెడ్డి,సుధాకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,తాతయ్య పాల్గొన్నారు.



# మహారాష్ట్రలో ఎన్‌డిఏ గెలుపు ప్రజా విజయం

## - బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** ఐకమత్యమే మహాబలం అని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 2024 సార్వత్రిక ఎన్నికలలో మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీతో గెలుపును ప్రజలు చేకూర్చారని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ గతంలో కంటే భిన్నంగా బిజెపి అత్యధిక స్థానాలను సాధించింది. కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. దీంతోపాటు సనాతన ధర్మాన్ని ఆచరిద్దాం అనే పిలుపు కూడా ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలో విజేతలైన శాసనసభ్యులకు ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు ప్రధానంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ల తో బాటు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి అధికారం అప్పజెప్పిన మహారాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు అన్నారు.



# మహారాష్ట్రలో బిజెపి ఘన విజయంపై హర్షం

## - డాక్టర్ చంద్రప్ప తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మహారాష్ట్రలో ఎన్నికలు ఫలితాలలో బీజేపీ కూటమి మహాయుతి ఘన విజయం సాధించడంతో బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందడమే కాకుండా సురక్షితంగా ఉంటుదన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ మహారాష్ట్ర ఝార్కండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సంతోషకరంగా ఉన్నాయని ప్రత్యేకించి మహారాష్ట్రలో జరిగినటువంటి ఎన్నికల్లో 288 స్థానాలు గానూ ఎన్డీఏ కూటమి 235 స్థానంలో ఆదిక్యం రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మహారాష్ట్రలో బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది. బీజేపీ 132 స్థానాల్లో జయభేరి మోగించగా శిందే నేతృత్వంలోని శివసేన 57. అజిత్ పవార్ నేతృత్వంలో ఎన్సీపీ 41 స్థానాల్లో గెలిచాయి. మహాయుతి కూటమి పక్షాలైన జేఎస్?ఎస్? 2, ఆర్?ఎస్?పీఎస్? ఒక స్థానంలో. ఆర్?ఎస్? వీఏ ఒక స్థానంలో విజయం సాధించడమనేది చాలా విశేషమైనటువంటి అంశమని అక్కడున్నటువంటి ప్రజలు అభివృద్ధిని ఆకర్షిస్తూ దేశ రక్షణని ప్రోత్సహిస్తూ భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించారని తెలియజేయుటకు చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.



భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమి యొక్క విజయంగా భావిస్తూ ఇది ప్రజల యొక్క ఆశీర్వాదముతో భారతదేశం యొక్క అభివృద్ధిని సూచిస్తుందని ఆయన అన్నారు. మహారాష్ట్ర ఎన్నికలు బీజేపీకి హ్యాట్రిక్ విజయాన్ని సాధించిందని అంతేకాదు గతంలో ఉన్న అన్ని రికార్డులను చెరిపేశాయి. గత 50 ఏళ్లలో ఒక పార్టీకి లేదా ఎన్నికల ముందు ఏర్పడిన కూటమికి ఇదే అతిపెద్ద విజయం కావడం గమనార్హం. వరుసగా మూడు పర్యాయాలు భాజపాకు అధికారాన్ని అందించిన ఆరో రాష్ట్రం మహారాష్ట్ర నిలిచింది. ఇదే ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా పరిపాలనకు నిదర్శనం అన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి మనస్సులోని భావాలను తెలిపే మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం నియోజక వర్గం లోని బిజెపి నాయకులు వీక్షించారు. బిజెపి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించేందుకు నగరంలో 30 శక్తి కేంద్రాలు ఏర్పాటు చేశారు. మన్ కీ బాత్ నాయకులకు స్ఫూర్తిదాయకమంటున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, మహిళా మోర్చా విగ్రహాల కళ్యాణి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, చెంగల్ రాయలు, రామకృష్ణ, సుభద్రమ్మ, వెంకటరత్నం, మన్ కీ బాత్ ను వీక్షించిన వారిలో ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో 1000 మంది రోగులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని గూడూరు పల్లిసమీపంలో టిడ్కో ఇండ్లు దగ్గర ఆదివారం ఉచిత వైద్య శిబిరంలో రోగులు బారులు తీరారు సుమారుగా 1000 మంది పైగా ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. భారత స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి జయంతి సందర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ ఎడ్యుకేషనల్ మరియు చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో పిఈఎస్ హాస్పిటల్ కుప్పం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ ఫౌండర్, ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ నిర్వహించారు రోగులకు మధ్యాహ్నం భోజనం సౌకర్యంకల్పించారు.

## మౌలిక వసతుల రూప కల్పనేధ్యేయం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని గూడూరు పల్లి సమీపంలో టిట్కో ఇండ్లదగ్గర ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో ఎన్ వి ఆర్ ట్రస్ట్ అధినేత జనసేన నేత వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ టిట్కో ఇండ్లలో నివసిస్తున్న ప్రజలకుమౌలిక వసతు లు రూపకల్పనే ధ్యేయంగా ఎన్ డి ఏ కూటమిప్రభుత్వం ముందుకు సాగుతుందని టిట్కో ఛైర్మన్ అజయ్ కుమార్ సూచన మేరకు మౌలికసౌకర్య లుప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పగడాల రమణ, విరుపాక్షి ,శివ కుమార్ రెడ్డి, అయూబ్ ఖాన్, బిజెపి నరసింహులు, పి ఈ ఎస్ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ సమీపంలోని కోనేరు వద్ద సోమవారం లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని హిందూ జాగర సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు త్రిమూర్తి, చిన్న, శివ, హరిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మండల నలుమూల నుండి భక్తులుపాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## పరశురామేశ్వర స్వామి దేవస్థానంకు స్టీల్ ప్లేట్లు విరాళం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** శ్రీపరుశురామేశ్వర స్వామి దేవస్థానం గుడిమల్లం దేవస్థానంలో జరుగు నిత్య అన్నదానమునకు స్టీల్ ప్లేట్లు 51 నెంబర్లను చిత్తూరు వాస్తవ్యులు శివ షణ్ముగ సుందర వినాయక స్వామి ఆలయ చైర్మన్ కన్నన్ అబ్బాయి పుట్టినరోజు సందర్భంగా నిత్య అన్నదానమునకు 51 స్టీల్ ప్లేట్లు బహుకరించారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు. కార్యనిర్వాహణాధికారి స్వామివారి దర్శనం ఏర్పాటు చేసి స్వామి తీర్థ ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.

## చురుగ్గా టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలోని పెద్ద దళితవాడలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహిస్తున్నట్లు తెలుగు యువత అధ్యక్షులు మురళీ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ సూచనల మేరకు ఈరోజు కార్వేటి నగరం పెద్ద హరిజనవాడలో 94 బూత్ నంబర్లలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం జరిగినది. మొదటిసారి 21సభ్యత్వం,రెండవసారి 41 సభ్యత్వం,ఈరోజు 41 సభ్యత్వం జరిగినది. మొత్తానికి పార్టీ కోసం నా వంతు ప్రస్తుతానికి 103 సభ్యత్వాలు సొంతంగా, స్వతహాగా చేయగలిగాను.

## నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్వామి వారి పుష్కర్ణి సమీపంలో ఉన్న నరసింహస్వామి ఆలయంలో ఆదివారం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జోరుగా టీడీపీ సభ్యత్వం నమోదు

**- సభ్యత్వం నమోదుతో ప్రతి కార్యకర్త కుటుంబానికి భరోసా**

**- దొడ్ల కరుణాకర్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదుతో ప్రతి కార్యకర్త కుటుంబానికి భరోసా లభిస్తుందని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు సభ్యత్వ నమోదులో భాగంగా ఆదివారం తుమ్మలగుంట గ్రామపంచాయతీలో జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దొడ్ల కరుణాకర్ రెడ్డి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచి సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదు చేసుకోవడం ద్వారా పార్టీ ద్వారా పొందే లబ్ధిని ప్రజలకు తెలియజేశారు. వంద రూపాయలు చెల్లించి సభ్యత్వ నమోదు చేసుకున్న వారి కుటుంబానికి భరోసా, భద్రత లభిస్తుందన్నారు. గతంలో ప్రమాద బీమా రెండు లక్షల రూపాయలు ఉండగా నేడు దానిని 5 లక్షల రూపాయలకు పెంచారన్నారు. కార్యకర్తల అభివృద్ధికి సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా వర్తింపజేసి భరోసా కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందన్నారు. ప్రతి కార్యకర్త టెక్నాలజీని వినియోగించుకొని తాము ఉన్నచోట మొబైల్ ద్వారా సభ్యత నమోదు పొందచ్చు అన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో కూడా సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. ప్రజల నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వస్తున్న విశేష స్పందన పై వైసీపీ నాయకులు సభ్యత్వ నమోదును అడ్డుకుంటున్నారని విమర్శించారు. సభ్యత్వం నమోదు చేసుకుంటే ఇబ్బందులు పాలుఅవుతారని, రేషన్ కార్డులు తొలగిస్తారని, ఓటిపి వల్ల బ్యాంకు నుంచి మీ డబ్బును దోచుకుంటారని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సభ్యత నమోదును తీసుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిరుదుల సిద్ధారెడ్డి, చంగల్ రామానాయుడు, రాధా రాయల్, బిరుదుల తులసీరామ్ రెడ్డి, నవీన్ రాయల్, భాస్కర్ రెడ్డి, ముఖేష్ రెడ్డి మనీ, శివ, వెంకటరమణ, ముని, రాజా పవన్, కుమార్ పాల్గొన్నారు.



## యువకుడు దారుణ హత్య



**వి.కోట, మేజర్ న్యూస్:** యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. మండల పరిధిలోని కొంగటం పంచాయతీ సి ఎల్లాగ్రం గ్రామానికి చెందిన సుభాన్ కుమారుడు నవాజ్ అనే అల్లు (27) గ్రామానికి చెందిన కొంగనపల్లి సర్దార్ (50) అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి దగ్గర లక్ష రూపాయలు నగదును నవాజ్‌కి అప్పుగా ఇప్పించారు. 50వేల రూపాయలు చెల్లించాడు. మరో 50000 చెల్లించకపోవడంతో అప్పు ఇచ్చిన వ్యక్తి నుంచి కొంగనపల్లి సర్దార్ కు ఇబ్బంది కావడంతో పథకం ప్రకారం గురువారం సాయంత్రం పాలేరు నది వద్ద చేపలు పట్టడానికి తీసుకొని వెళ్లి బలంగా తలపై కొట్టడంతో సంఘటన స్థలంలోని మృతి చెందాడు.అనుమానం బాధితుని తల్లి ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం స్వాధీనం-వ్యక్తి అరెస్ట్



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** అక్రమ మద్యం కలిగి ఉన్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి ద్విచక్ర వాహ నంతో సహా అక్రమ మద్యా న్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సహదేవి తెలిపారు. చిత్తూరు జిల్లా యస్పి ఆదేశాల మేరకు అక్రమ మద్యం సరఫరా, అమ్మడం మీద నిఘా ఉంచి ఆదివారం మండలంలోని శ్రీరామపురం క్రాస్ లోని కరసనపల్లె రోడ్ వద్ద ఒక లీటర్ నాటు సారా, కర్ణాటక టెట్రా మద్యం కలిగివున్న కరసనపల్లె గ్రామ నివాసి రామయ్య కుమారుడు పల్లె నివాసి శివరాజ నుండి వద్ద నుండి 17 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు, ఒక లీటరు నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమ మద్యానికి సరఫరా చేసేందుకు ఉపయో గించిన ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చేశామని, అరెస్టు చేసిన వ్యక్తిపై ఇదివరకే పెద్దపంజాణి పోలీస్ స్టేషన్‌లో 5 కేసులు, పుంగనూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో 3 కేసులు ఉన్నందున ముద్దాయిని రిమాండ్ కి పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

### సుబ్రహ్మణ్యంకు శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం వన్నెరెడ్డి ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రిటైర్డ్ టీచర్ సుబ్రమణ్యం అనారోగ్యం కారణంగా మృతిచెందారు. వారి పార్థీవ దేహానికి పూల మాలవేసి వారి కుటుంబాన్ని టీడీపీ నేతలు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర వన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరె క్టర్ మిన్నల్ రవి, సీనియర్ పార్టీ నాయకులు పేట బాలాజీ రెడ్డి, నియోజకవర్గ ఎంప్లాయిస్ వన్నరెడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి, నాయకుడు మణికంఠలు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.

## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 218 వ జయంతి వేడుకలు శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంచురెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి బ్రిటిష్ వారిని ఎదిరించిన భారత దేశ తొలి విప్లవ వీరుడు దేశానికి చేసిన సేవలను బ్రిటిష్ వారిని ఎదిరించిన ధైర్య సాహసాలను గుర్తు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డివైఎ స్పి శ్రీకాళహస్తి నరసింహమూర్తి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన వారికి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు రెడ్డి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక స్వాధీనం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు పంచాయతీ పరిధిలో చెన్నై రహదారిలో గల రిలయన్స్ పెట్రోలు బంకు సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు పది ట్రాక్టర్ల ఇసుకను ఆదివారం రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రిలయన్స్ పెట్రోలు బంకు సమీపంలో ఇసుక అక్రమంగా నిల్వ చేశారని మొదట శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులకు సమాచారం అందింది. తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావుకు సమాచారం ఇచ్చారు. సీనియర్ అసిస్టెంటు నారాయణ. వీఆర్వో దినేష్ ను అక్కడకు పంపి ఇసుకను సీజ్ చేయించారు. ఈ ఇసుకను వేలం వేయనున్నట్లు తహసీల్దారు మధుసూదన రావు తెలిపారు.

## పశువుల కాపరిపై తేనేటీగల దాడి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని లద్దిగం పరిసర ప్రాంతాలలో పశువుల కాపరి రామచంద్ర పశువులను ఇంటికి తోలుకొని వస్తుండగా ఒక్కసారిగా తేనెటీగల గుంపు దాడి చేశాయి. అతను వాటినుండి తప్పించుకోవడానికి ఎంత ప్రయత్నించిననూ అతడిని వదలకుండా కుట్టినాయి.ఇది గమనించిన స్థానికులు వెంటనే రామచంద్రా ను పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## లైన్స్ క్లబ్‌చే నలు పేవా కార్యక్రమాలు

**గూడూరు, మేజర్‌న్యూస్ :** లైన్స్ క్లబ్ (వైజేపీ) ఆద్వర్యంలో డిఆర్‌డబ్యు కాలేజ్ నందు నిర్వహించిన కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ ఎం గౌతం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమాల్లో క్యాబినెట్ సెక్రటరీ జనార్ధన్ రావు క్యాబినెట్ ట్రెజరర్ హనుమంతరావులు కూడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో కుట్టు శిక్షణ నేర్పిన మహిళలకు దృవీకరణ పత్రాలు అందజేశారు. వై గురునాథం మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. మురళి నాయుడు స్కూల్ పిల్లలకు బుక్స్ మెటీరియల్ ఇవ్వడం జరిగింది. శీను యాదవ్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేయగా సుబ్రహ్మణ్యం అడవిలో వినాయకుడు గుడికి ఫ్రిజ్ అందించగా వై జె పి క్లబ్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్ చిలపూరు శేషమ్మ స్కూలు నందు కుట్టు శిక్షణ ట్రైనింగ్ కొరకు కుట్టు మిషన్ బహుకరించారు. వి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లి పిల్లలకు పౌష్టిక ఆహారం మరియు పిల్లలకు దుస్తులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ రీజన్ చైర్మన్ ఆర్ వి రావు పసుపులేటి ప్రసాద్ రాజేంద్రప్రసాద్ సాయి ల్యాబ్ అధినేత మురళి పీవీ శివరాం వై వెంకటేశ్వరరావు ఎస్ఎల్ఎన్ స్వామి మురళి రాజు అయ్యావుల రోజా ఆర్ ప్రభావతి ఉమా లక్ష్మీ కుట్టు టీచర్ కావేరి సూళ్లూరుపేట నుండి జోన్ సెక్రెటరీ జానకి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా స్వరూపనంద స్వామిని దర్శించుకున్న దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శుఖ బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా వనభోజనం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విద్యా స్వరూప నందగిరి స్వామి వారి ఆశీస్సులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తీసుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడుకు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడును పలమనేరు కమ్మ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. పలమనేరులో కమ్మ సంక్షేమ సంఘం సభ్యులు ఆహ్వానం మేరకు ఆయన పలమనేరుకు వెళ్లారు. ఈ సందర్బంగా పలమనేరులో నూతనంగా నిర్మించనున్న కమ్మ సంక్షేమ సంఘం భవనం నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు 5 లక్షలు రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడుతో పాటు శ్రీకాళహస్తి కమ్మ సంఘం నాయకులు గోగినేని భాస్కర్ నాయుడు, తక్కలపాటి ప్రకాష్ నాయుడు, గోగినేని సురేష్ నాయుడులు పాల్గొనగా వారిని కూడా పలమనేరు కమ్మ సంఘం నాయకులు సన్మానం చేసి మెమెంటోలు అందజేశారు.



## శ్రీనివాసులు మృతదేహానికి కిషన్ చంద్ నివాళి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గంగాధర నెల్లూరు తెలుగు యువత అధ్యక్షుడు గురుశాల కిషన్ చంద్ ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబీకులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు కావలి చక్రి, భాస్కర్, అర్జున్, సుధాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు మెటీరియల్ వితరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుపేద యువతకు అవసరమయ్యే గ్రూప్ 2, డీఎస్సీ పరీక్షల మెటీరియల్ ను ధాత వితరణ చేశారు. బుచ్చినాయుడు పల్లికి చెందిన ఎంకే నాయుడు మేనల్లుడు డి.వెంకటేశ్వర్ల నాయుడు 6 వేలు రూపాయలు మెటీరియల్స్‌ను అన్నమయ్య కూడలిలోని గ్రేడ్1 గ్రంథాలయ అధికారి శివప్రసాద్ కి ఉచితంగా అందజేశారు. ఈ పుస్తకాలను గ్రంథాలయంలో గ్రూప్ -2, డి.యస్.సి. పోటి పరిక్షలకు సన్నద్ధం అయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు అందుబాటులో ఉంచాలని గ్రంథాలయ అధికారులు కోరారు. గ్రంథాలయాధికారి జె.శివ ప్రసాద్ గ్రూప్ -2, డి.యస్.సి మెటీరియల్ గ్రంథాలయానికి వితరణ చేసిన డి.వెంకటేశ్వర్లు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయాభివృద్ధికి దాతలు సహకారం అందించాలని కోరారు.



## కులగణ రిజర్వేషన్ల పెంపుకై బీసీల ర్యాలీ : నాగరాజు గౌడ్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** సమగ్ర జనగణనతో పాటు కులగణన చేపట్టి కూటమి ప్రభుత్వం హామీ మేరకు బీసీలకు 30 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి నాగరాజ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ కు బీసీల భారీ ర్యాలీగా బయలుదేరి వెళుతున్నట్లు తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే ఈ ర్యాలీ డీబీఆర్ రోడ్డులోని బీపీ మండల్ విగ్రహానికి పూలమాల వసి నివాళులర్పించి తిరుచానూరు హైవే నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి అనంతరం జిల్లా కలెక్టరు కు వినతిని అందజేస్తామని తెలిపారు. 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో అణగారిన వర్గాలకు, వెనుకబడిన తరగతులైన ఓబీసీల జనగణన కులాల వారీగా వివరాలను



శాస్త్రీయంగా సేకరించకపోవడంతో తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. సమగ్ర జణగణన చేపట్టి వారి సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేసేందుకు వెనుకంజవేయడం విడ్డూరమన్నారు. ఈ డిమాండ్ చేపట్టే భారీ ర్యాలీకి బీసీ సంఘ నేతలు, బీసీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి జగదీష్, నాయకులు మధు ఆచారి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల పేరు మార్పు జరిగేనా...?

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరు మార్పు జరిగేనా.. అని పలువురు చర్చించుకుంటున్నారు. వెదురుకుప్పం వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గత వైసిపి ప్రభుత్వం మంజూరు చేసింది. కళాశాల భవన నిర్మాణానికి సుమారు 8 ఎకరాల ప్రభుత్వ భూమిని పచ్చికాపలం సమీపంలో ఏర్పాటు చేశారు. కళాశాలకు ఏర్పాటు చేసిన స్థలంలో దివంగిత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. కానీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడంతో



డిగ్రీ కళాశాలను చవట గుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షిఫ్ట్ పద్ధతుల్లో తరగతులను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలుతో మార్పులు జరిగి కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కొనసాగుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలభవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంతో గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన డాక్టర్ వి ఎం థామస్ విద్యార్థుల అవస్థలను గుర్తించి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కళాశాల భవన నిర్మాణానికి సుమారు 18 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. దీంతో విద్యార్థులు మరియు మండల ప్రజలు ఎమ్మెల్యేకు అభినందన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగాఎన్టీఆర్ పేరుతో ఉన్న పలు పథకాలను, కళాశాలలకు పెట్టిన పేర్లను తొలగించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో వెదురుకుప్పం వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరు మార్పు జరుగుతుందా అని పలువురు చర్చించుకోవడం కొస మెరుపు. దీనిపై రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాల్సిందే.

## షాద్రి గ్రీన్ సిటీలోని విద్యుత్ శాఖ అవినీతి!




**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్ఎంబి రోడ్డు పక్కన ఉన్న పోరంబోకు స్థలంలో ఉన్నటువంటి విద్యుత్ కి సంబంధించిన ఒక ట్రాన్స్ ఫార్మర్‌ను శేషాద్రి గ్రీన్ సిటీ లేఔట్ లోనికి మార్చడం జరిగింది. ఆ మార్చిన దానిలో పలు అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తు_న్నారు. మార్చిన ట్రాన్స్ఫారం దగ్గర నుండి వారు ఏర్పాటు చేసుకున్నటువంటి ట్రాన్స్ఫారం వరకు ఎల్ టి లైన్ ఎందుకు రన్ చేయాల్సిన అవసరం ఏముంది అంటే భవిష్యత్తులో ఆ ట్రాన్స్ఫారం నుండి ఈ ట్రాన్స్ఫారంకు కరెంట్ వాడుకొనుటకు పైన హెచ్చి ఎల్టి లైన్‌ను ఒకే స్తంభం మీద ఎందుకు ఏర్పాటు చేయవలసి వచ్చింది దీనివల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరుగుటకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అదే శేషాద్రి గ్రీన్ సిటీ వాళ్లకి టర్న్ కి ఎస్టిమేట్ వేసి ఉన్నారు ఆ యొక్క ఎస్టిమేషన్ లోనే లేదు సపరేట్ సపరేట్గా వేసి ఉండొచ్చు కదా. పైన తెలిపినటువంటి లేఔట్ లోని విద్యుత్ వర్కలో పలు అవకతోకలు ఉన్నట్లు వ్యక్తం అవుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులకు ఈ లేఔట్ లో ఎంత మొత్తము లబ్ధి చేకూరినదో. తెలిపినటువంటి ట్రాన్స్ఫారం మార్చి నా కాంట్రాక్టర్ ఎవరు డిపార్ట్మెంట్ కి సంబంధించిన వ్యక్తి. అసలు శేషాద్రి గ్రీన్ సిటీ లేఔట్ కు ఎస్టిమేషన్ పర్మిషన్ ఉందా లేదా ...?

## ఆర్టీసీ బస్సులో యువకుడు ఆత్మహత్య

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో యువకుడు ఆత్మహత్య. శ్రీకాళహస్తి తిరుపతి మార్గంలో రేణిగుంట సమీపంలో ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి నుండి తిరుపతి వెళ్లే బస్సులో మేర్లపాక స్టేజి వద్ద బస్సు ఎక్కిన యువకుడు బస్సులో ఈ ఘటనకు పాల్పడ్డాడు. బస్సులో డ్రైవర్ కండక్టర్‌తో పాటు ముగ్గురు ప్రయాణికులు ఉండడంతో ఆర్టీసీ సర్వీసులో వెనకవైపు కు వెళ్లి తన వెంట ఉన్న దారంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బస్సు ఉదయం సరిగా రేణిగుంట చేరుకోవడంతో గ్రహించిన బస్సు సిబ్బంది రేణిగుంట పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.



## నారా రామ్మూర్తి నాయుడుకి నివాళులు



**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు చిత్ర పటానికి టిడిపి జిల్లా సీనియర్ నాయకులు బోడపాటి లోకనాథ్ నాయుడు రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి చిట్టిబాబు నాయుడు నివాళులర్పించారు ఆదివారం నారావారిపల్లె లో నారా రామ్మూర్తి నాయుడు ఇంటి వద్దకు వెళ్లి నారా రామ్మూర్తి నాయుడు సతీమణి నారాఇందిరా, కుమారులు నారా గిరీష్, హీరో నారా రోహిత్ కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం బోడపాటి లోకనాథ నాయుడు మాట్లాడుతూ నారా రామ్మూర్తి నాయుడు చంద్రగిరి ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి నాకు మంచి మిత్రుడు ఆయనతో తెలుగుదేశం పార్టీ సేవా కార్యక్రమాల్లో కలిసి మెలిసి పనిచేశాం అని బోడపాటి లోకనాథ నాయుడు తెలిపారు ఈ కార్యక్రమంలో బెంగళూరు కమ్మ సంఘ అధ్యక్షుడు రాజగోపాల్ నాయుడు, జయ చంద్ర నాయుడు పాలసముద్రం రవి నాయుడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరిణిలో పారిశుద్ధ్యని తొలగించరా!

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్వామివారి పుష్కరిణి తిరుమల తిరుపతి దేవస్థానం స్వాధీనంలో పుష్కరిణిచుట్టూ పిచ్చి మొక్కలు ముళ్ళ కంప పెరిగిపోయి పుష్కరిణి చుట్టూ పాదాచార్యులు తిరగాలంటే ఇబ్బంది పడుతున్నారు, అదే విధంగా పుష్కరింద చెత్తా, తాగునీటి బాటల్లో ఎక్కువగా ఉంది, పుష్కరిణిలో అయ్యప్ప స్వామి భక్తులు ప్రతిరోజు స్నానవాచరించేవారు. దీనివల్ల భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా దేవస్థాన అధికారులు స్పందించి పుష్కరిని చుట్టూ ఉండే కంపను, పారిశుద్ధ్యని తొలగించాలని అయ్యప్ప స్వామి భక్తులు కోరుతున్నారు.



# సీఎం చంద్రబాబుకు ఏపీ హోటల్ అసోసియేషన్ నేతల రూ .25 లక్షల ఆర్ధిక సహాయం

**– అసోసియేషన్ నేతలను అభినందించిన సీఎం**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకి, విజయవాడ వరద సహాయం నిమిత్తం, ఆంధ్రప్రదేశ్ హోటల్ అసోసియేషన్ తరు పున రూ .25 లక్షల ఆర్ధిక సహాయం చెక్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలను సీఎం చంద్రబాబు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ వి స్వామి, సెక్రటరీ ఎం. నాగరాజు ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఐ రఘువీర్ , ట్రెజరర్ ఈవి పూర్ణ చంద్ తిరుపతి జిల్లా అధ్యక్షులు చిల్లీస్ అంజి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పలు జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# నేడు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నేడు ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

# ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా చేయడమే సీఎం లక్ష్యం!

**-శాప్ చైర్మన్ రవి నాయుడు**



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను క్రీడాంధ్ర ప్రదేశ్‌గా మార్చాలన్నదే.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు.ఆదివారం తిరుపతి అర్బన్, మంగళంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్(మంగళం ట్రెండ్స్) నందు ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 14 ఇయర్స్ ఉమ్మడి అంతర్ జిల్లాల బాలబాలికల పోటీలు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాప్ చైర్మన్ అనీమిని రవి నాయుడు ప్రసంగిస్తూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాప్, విద్యాశాఖ ఉమ్మడి క్రీడా పాలసీని అమలు చేస్తూ రాష్ట్రంలోని క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేటట్లు శిక్షణ ఇచ్చేటట్లు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. మరో ముఖ్య అతిథి అమి గోస్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ఎండి టీ.అనిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు క్రీడాకారులు రాణించడానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ ప్రసంగిస్తూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనటం వల్ల మానసిక మరియు శారీరక పెరుగుదల ఉంటుందని తెలిపారు. సభాధ్యక్షుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులు నాయుడు ప్రసంగిస్తూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని దీనికి తల్లిదండ్రులు సహకారం కావాలని విన్నవించారు.తిరుపతి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎస్.బాబు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రాధాన్యత ఇస్తూ ముందస్తుగా క్రీడా దుస్తులు,రవాణా బత్యం సమకూరుస్తున్నారని క్రీడాకారుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థులతో పాటు తల్లితండ్రులు కూడ వ్యాయామాన్ని నిత్య కృత్యంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఇందులో స్టేట్ అబ్జర్వర్ జి.ప్రసాద్, ఎస్ఎంసి చైర్మన్ షేక్ భాను, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణమ నాయుడు, చంద్రశేఖర్, జగన్నాధరావు, రామినాయుడు, గిరీశం, వసుంధర, వరలక్ష్మి, లావణ్య, కవిత, శైలజారాణి, శారద, దుర్గాబాయి, రాధా మదన తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు డి.రామకృష్ణ, ఎస్.సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమం ప్రారంభించబడింది.ఈరోజు జరిగిన పోటీలలో విజేతల వివరాలు.. బాలికల విభాగంలో శ్రీకాకుళం, ప్రకాశం మధ్య జరిగిన పోటీలలో 7–5 తేడాతో శ్రీకాకుళం విజేతగా నిలిచింది. అనంతపురం వర్సెస్ వెస్ట్ గోదావరి పోటీలో 2–1 తేడాతో అనంతపురం విజేతగా నిలిచింది. బాలుర విభాగంలో కృష్ణ జిల్లా వర్సెస్ నెల్లూరు జిల్లాల మధ్య జరిగిన పోటీలో 2–0తో కృష్ణ జిల్లా విజేతగా, కర్నూలు జిల్లా, వెస్ట్ గోదావరి జిల్లాల మధ్య జరిగిన పోటీలో 6–4 తో వెస్ట్ గోదావరి జిల్లా విజేతగా, శ్రీకాకుళం జిల్లా కృష్ణాజిల్లా మధ్య జరిగిన పోటీలో 9–2 తేడాతో శ్రీకాకుళం విజేతగా, వెస్ట్ గోదావరి, ప్రకాశం జిల్లాల మధ్య జరిగిన పోటీలో 7–3 తో ప్రకాశం జిల్లా విజేతగా, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల మధ్య జరిగిన పోటీలో 9–0 తేడాతో విశాఖపట్నం విజేతగా నిలిచిందని ఎస్‌జిఎఫ్ సెక్రటరీ ఎస్.బాబు వివరించారు.

# సామూహిక కోలాటం వండర్ బుక్‌ఆఫ్ రికార్డ్





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వర్సిటీ ఉద్యోగి శ్రీఅన్నమయ్య డాన్స్ అకాడమీ కన్వీనర్ రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఎస్వీయూ పరిపాలన భవనం, శ్రీజ్ఞానప్రద వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కోసం "బ్రహ్మమొక్కటే పర బ్రహ్మమొక్కటే సామూహిక కోలాట నృత్య ప్రక్రియ" నిర్వహించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి, ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు శ్రీవారి చిత్రపటాలకు పూజలు నిర్వహించి సామూహిక కోలాట నృత్య ప్రదర్శనను జండా ఊపి ప్రారంభించారు. కళాకారులు సామూహిక కోలాట నృత్య ప్రదర్శనతో యూనివర్సిటీ పరిపాలన భవనం దద్దరిల్లింది. ఆ ప్రాంతం మొత్తం అన్నమయ్య సంకీర్తనతో పులకరించింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ అన్నమయ్య సంకీర్తన బ్రహ్మమొక్కటే పర బ్రహ్మమొక్కటే గీతం సమస్త జగత్తులో అందరూ సమానమే అని ఆ కాలంలోనే ఉద్ఘాటించబడిందన్నారు. అలాంటి కీర్తనను నేడు స్వామి పాదాల చెంతన, స్వామి పేరుగల వర్సిటీలో ఒక రికార్డు ప్రక్రియ కోసం ఎంచుకొని, దానిని ప్రదర్శించడం గొప్ప కార్యక్రమం అన్నారు. అదేవిధంగా ఇక్కడ పాల్గొన్న దాదాపు 1250 మంది కళాకారులను శిక్షణ ఇచ్చి, వారందరినీ ఏకం చేసి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు శ్రీరామ్ బాబును అభినందించారు. కార్యక్రమం అనంతరం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేంద్ర గౌడ్, ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ 1250 మంది కళాకారులు ఏకకాలంలో పాల్గొనడం ఒక రికార్డు అని, దానిని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేశామని చెప్పారు. అందుకు సంబంధించిన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ ను ముఖ్య అతిథులు రాంబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ, ఆర్కే అబాకస్ అధినేత రామకృష్ణారెడ్డి, తిరుపతి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత సుమతీ రెడ్డి, ఎస్వీయు ఇంజనీర్ తాండవ కృష్ణ, డాక్టర్ ఆనంద్ బాబు, రవీంద్రబాబు, శ్రీనివాసులు, కే.శ్రీనివాసులు తిరుపతి పరిసర ప్రాంతాల కోలాట నృత్య కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాణిపాకం వరసిద్ధుని గోసంరక్షణ ట్రస్టుకు రూ. లక్ష విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్ :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి గోసంరక్షణ ట్రస్టు కు రాజమండ్రి కి చెందిన నంబూరి గోపాల్ కృష్ణ. 100,116 రూపాయలు చెక్కు రూపంలో ఆదివారం ఉదయం ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి,చేతులమీదుగా అందజేశారు. తరువాత.అలయసంప్రదయా ప్రకారం విరాళధాతకు స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు చిత్రపటాలు,శేష వస్త్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.



# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**– చిత్తూరు జిల్లా కలెక్టర్. సుమిత్ కుమార్**



చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్. నేడు చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116